# బ్రతకనేర్చినవాళ్ళు



వై.వి. సీతారామమూర్తి

చిన్నముల్లు పదిమీదికి పెద్దముల్లు పన్నెండుమీదికి జరిగి పదిగంటలూ ఠంగు ఠంగున కొట్టేసరికి రోజూఅయితే రాజారావు పనిలో నిమగ్నమై వుండేవాడు. కాబట్టి అతని కాగంటల శబ్దం వినిపించేదికాదు. కానీ యీ రోజుమాత్రం అలాకాదు. రోజూలాంటి రోజుకాదీరోజు.

రాజారావు గుండెలు గడియారపు గంటల కంటె ఎక్కువగా కొట్టుకున్నాయి.

పెళ్ళికెదిగిన యిద్దరి చెల్లెళ్ళనీ తమ్ముడినీ తనచేతిలోవుంచి, వారి బాధ్యతంతా తనకప్పగించి తండ్రి శివసాయుజ్యం పొందినపుడూ— తండ్రి చేసిన అప్పులకూ, ఆయనపోయాక వచ్చిన డబ్బుకూ పొంతన కుదరక, కాబూలీ వడ్డీ తనను కాల్చుకుతిన్నప్పుడూ — అప్పుడెప్పుడూ రానంత భయం నరనరాల్లోకి ప్రాకి చిత్రవధ చేస్తూందీరోజు.

అందుకే ఎప్పటిలా ఆఫీసు టైంకంటె ఒకగంట ముందుగా వచ్చినా పనిమీద ధ్యాస నిలుపలేకపోతున్నాడు.

సరిగ్గా ఇరవైనాలుగు గంటలక్రితం — ఉదయం పదిగంటలూ అయి పదిమందీ చేరుకునేవేళలో జనరల్ మేనేజర్‌గారి ఎయిర్ కండిషండ్ గదిముందున్న 'బజ్జర్' మ్రోగింది.

ఇవతలరూంలో హెడ్‌గుమాస్తాగారి కాఫీ కోసం గ్లాసుకడిగే పనిలోనున్న బంట్రోతు వీరాసామికది విన్పించలేదు — రెండు నిముషాల వ్యవధిలో మళ్లీ బజ్జర్ మోగేసరికి హెడ్ గుమాస్తాగారేదో పనిమీద బయటకువెళ్తూ విని బంట్రోతు చేతిలోని గ్లాసుని లాక్కొని, వాడిని వున్నపాటున గది గుమ్మం దగ్గరకు తోశాడు—

ఆఫీసు దగ్గరకంటె యింటివద్దే ఎక్కువ పని చేయటంమూలాన అయ్యగారు తనను యేవిషయానికీ కేకలెయ్యరని వీరాసామి ధీమా—

అందుకే ఆలస్యమైనా ధైర్యంగా వెళ్ళాడు లోపలికి.

లోపలికెళ్ళిన వీరాసామి కళ్ళకి జనరల్ మానేజర్‌గారు పెద్దపులిలా కనిపించలేదు. పొగలు కక్కుతున్న వేడివేడి కాఫీలా కన్పించారు. వీరాసామి దృష్టంతా కాఫీమీదే వుంది. హెడ్‌గుమాస్తాగారి గ్లాసుకడిగితే రోజూ పొద్దున్నే తను తెచ్చుకున్న కాఫీలో కాస్తంత పోస్తాడు. ఆ అవకాశాన్ని సమయానికి పాడు చేశాడు జనరల్‌మేనేజరు—

'ఆనంద్‌గారిని నేను పిలుస్తున్నానని పిలు' తలెత్తకుండానే ఆజ్ఞాపించారు జనరల్ మేనేజరు. క్షణంలో ఆనంద్‌గారు ప్రత్యక్షమయ్యారు.

'చూడండి మిస్టర్ ఆనంద్! మనం మన పర్సనల్ విషయాల్లో ఎంత సిన్‌సియర్‌గా వుంటామో అలాగే ఆఫీసులో వున్నప్పుడు ఆఫీసు విషయాలంత ఎటెంటివ్‌గా చెయ్యాలి. క్రింది వారిచేత అలా పని చేయించాలి. ఇందులో ఒకరు చెప్పేదీ మనం చేసేదీ వుండకూడదు.'

జనరల్ మేనేజరు యే విషయమై మాట్లాడుతున్నాడో అంతు చిక్కలేదు ఆనంద్‌కి. వచ్చి రాగానే కూర్చోమనకపోవడమే కాక యిలా తన సిన్సియారిటీ మీద లెక్చరివ్వటం అతనికేం నచ్చలేదు. అందుకే నొసలు చిట్లించాడు అసలు విషయం కోసం.

'ఈ ఫైల్‌లో క్రితంవారం పాస్ చేసిన యీ బిల్ చూడండి. ఇందులో తప్పెమిటో దీనికెవరు కారకులో ఐడెంటిఫై చేసి గంటలో పంపించండి.' అంటూ సమాధానమైనా ఆశించకుండా పనిలో నిమగ్నమయ్యాడు జనరల్ మేనేజరు.

కాస్తో కూస్తో తనూ ఒక ఆఫీసరేనన్న విషయం తెల్సికూడ, అలా ప్రవర్తించడం ఆనంద్ అహాన్ని దెబ్బతీసింది...

తనకు కంట్రాక్టర్లకు మధ్య లావాదేవీ

లున్న సంగతి చూచాయిగా తెల్సాయన్నమాట— తన గదిలోకి వెళ్ళి ఎంత ప్రయత్నించినా అందులోని తప్పేమిటో అర్థంకాలేదు అసిస్టెంట్ మేనేజరు ఆనంద్‌కు. వెంటనే కాలింగ్‌బెల్ నొక్కి స్టాఫ్ సూపర్‌వైజర్ని పిలిపించాడు.

పొద్దున్నే రెండుసార్లు బజర్లు మోగడం, అసిస్టెంట్‌గారు జనరల్‌గారి రూంలోకి పోయి వళ్ళబడ్డ ముఖంతో తనగదిలో ప్రవేశించడం చూసిన, స్టాఫ్ సూపర్‌వైజర్ తనకేదోముప్పు వాటిల్లబోతోందని ముందుగానే వూహించి, సాధ్యమైనంత వినయంగాలోనికి అడుగుపెట్టి, సగం వంగి చేతులు కట్టుకుని 'సార్' అన్నాడు—

అసిస్టెంట్ ఆనంద్‌గారు తలెత్తలేదు. వినయంగా నించున్నది సూపర్‌వైజరుగారా, కాదా అన్నవిషయాన్నికూడ పట్టించుకోలేదు.

'చూడండి శేషగిరిరావుగారూ.. మనమొక పని చేశామూ అంటే ఒకరిచేత ఎత్తిచూపించుకోకుండా వుండాలి. అంతేగాని టిక్కులు టిక్కులే...తప్పులు తప్పులేఅయితే యింతింత జీతాలు తీసుకోడం అనవసరం'

సూపర్‌వైజర్ శేషగిరి వూఁ అనలేదు ఆఁ అనలేదు. మౌనాన్ని అడ్డుగోడగా పెట్టుకుని నిలబడ్డాడు.

'ఈ బిల్లు చూడండి. ఈ కిందనున్న సంతకం మీదేనా'

'యస్సార్'

'అయితే ఇందులో తప్పేమిటోచెప్పగలరా?'

అసిస్టెంటుగారి చేతిలోని ఫైలు అందుకుని కళ్ళజోడు సవరించుకుని చూశాడు సూపర్‌వైజర్ శేషగిరిరావు...కళ్ళకు యే తప్పు అనలేదు. అసిస్టెంట్‌గారి వంక దీనంగా చూశాడు ... తప్పేమిటో చెప్పమన్నట్లు అంతవరకూ యేం చెప్తాడోనన్న ఆతృతతో చూస్తున్న అసిస్టెంటుగారు అతని చూపు నర్థంచేసుకుని బింకం చెడనీయకుండా.

"చెప్పలేరుకదూ — అరగంట టైమిస్తున్నాను.తప్పేమిటో. ... దానికెవరు కారకులో ఎలా జరిగిందో...నాకు పేపరుమీద కావాలి వెళ్ళండి."

అసిస్టెంట్ ఆనంద్‌గారు గర్వించితంత పని చేశారు ...

సరేనన్నట్లు తలాడించి కుక్క మొరుగుకు భయపడి పరుగెత్తిన పిల్లిలా ఒక్క వురుకు బైటకు వురికాడు సూపర్‌వైజర్ శేషగిరి.

శేషగిరి వెళ్ళాక ముఖానికి పట్టిన చెమటను తుడుచుకొని, తను లేచినవేళను తిట్టుకుని కాసిని మంచినీళ్ళు తాగి రిలాక్స్ అయ్యారు అసిస్టెంట్ ఆనంద్‌గారు.

గదినుంచి బయటకొచ్చిన సూపర్‌వైజర్ శేషగిరి బోనునుంచి బైటకొచ్చిన పులిలా గాండ్రించాడు.

ఇరవైయేళ్ళుగా పాతుకుపోయి ఆఫీసు శ్రేయస్సే దేశశ్రేయస్సుగా దేశశ్రేయస్సే తన శ్రేయస్సుగా భావిస్తున్న తన లాంటి వాడికా యీ సవాలు ? అనుకున్నాడు ... యేమైనా సరే దెబ్బకు దొరక్కూడదు అని నిశ్చయించుకున్నాడు ... సీట్లోకూర్చుని బిల్లును మరోసారి చూశాడు . . బిల్లునిండా ఎర్రసిరా టిక్కులున్నాయి. బిల్లుకింద గుమాస్తా, హెడ్‌క్లర్క్‌ల ఇనీషియల్స్ వున్నాయి ... అది చూసే సంతకం పెట్టాడు తను.

వెంటనే హెడ్‌క్లర్క్ రామ్మూర్తిని పిలిచాడు హోదాలో—

జరిగిన వైనం చూసిన రామ్మూర్తిగారు పిలుపుకంటే వేగంగా వచ్చి వాలారు - కూతురి పెళ్ళి చెయ్యలేననే బెంగకంటె గొర్రెతోక లాంటి జీతంతో రోజెలా గడుస్తుందో, అందరికి పట్టెడు మెతుకులన్నా ఎలా పెట్టాలో తెలియని నిరాశతో కూరుకుపోయిన అతని కళ్ళు సూపర్‌వైజరుగారి చేతిలోని బిల్లు మీదికి చూపును పంపాయి ... కొంపతీసి కంట్రాక్టరుతో తను మంతనాలాడటం గమనించలేదుకద ! అనుకుని భయపడ్డాడు ... అయినా తనేం బలవంతంచేసి అడగలేదే ... అందరితోపాటు తన వంతును తాను మూడోకంటికి తెలియకుండా తీసుకున్నాడు... తను చేసింది తప్పు అయితే అందరూ తప్పు చేస్తున్నట్లే—.

రామ్మూర్తి వైఖరి చూసి పుంజుకున్నాడు సూపర్‌వైజరు శేషగిరి ...

'అలా అంత దూరం నుంచి చూస్తే కాదు ... ఈ యినీషియల్ మీది ఈ బిల్ చెక్ చేసింది మీరు అవునా ?'


అవునన్నట్లు తలూపాడు రామ్మూర్తి ...

"చెక్ చేయడమంటే ఎర్రటిక్కులు కొట్టడం మాత్రం కాదని గ్రహించండి ... ఇప్పటికైనా యిందులో చేసిన తప్పును సావకాశంగా పరికించి అయిదు నిముషాల్లో చెప్పండి ... మీరేదో వుద్ధరిస్తున్నారనుకొని, మీ మీదున్న నమ్మకంతో వొద్దిక సంతకం పెట్టినందుకు నాకు చివాట్లు — అయినా యినీషియల్ వర్కంతా నేను చూసుకుంటూ కూర్చుంటే మీరెందుకు ?"

సూపర్‌వైజర్‌గారి మాటలు రామ్మూర్తి మనసులో ములుకుల్లా గుచ్చుకోకపోలేదు... అయినా తన రోజులు బాగుండనందుకు తన దురదృష్టాన్ని తనే నిందించుకున్నాడు...

బిల్లుతీసుకుని తిన్నగా గుమస్తా రాజారావు దగ్గరకు తీసుకువెళ్ళాడు... అంతా వింటున్న రాజారావు లేచి నిల్చున్నాడు ... ఆ యినీషియల్ తనదేనని ఒప్పుకున్నాడు . ఒక్కసారి సరిగాచూస్తే అందులో తప్పేమిటో అర్థమైందతనికి...

తన కళ్లను తనే నమ్మలేకపోయాడు



రాజారావు... తను సంతకంచేసిన బిల్లులో వెయ్యిరూపాయలు తప్పరావటంవల్ల కంట్రాక్టరుకు వెళ్ళవలసిన మొత్తంకన్న వెయ్యి రూపాయలు ఎక్కువ వెళ్లింది ... మళ్ళీ రాబట్టుకోడం మాటెలావున్నా తప్పు తప్పే ..

రాజారావువల్ల తప్పేమిటో తెల్సుకున్న హెడ్‌గుమాస్తా రామ్మూర్తి, సూపర్‌వైజరు శేషగిరిరావు గడగడలాడారు ... తమ చేతుల మీదుగా ఒక పెద్దతప్పు దొర్లింది... ఉద్యోగానికే ముప్పు వాటిల్లుతుందని మరింత భయపడ్డారు... అందుకే ఎవరిమట్టుకువారు తాము తప్పుకోడానికి ప్రయత్నించారు...

రామ్మూర్తిగారు పెట్టిన నోట్‌మీద, ఫలానాగుమస్తా రాజారావు మంచివాడుకాడనీ, అతనికి ఆఫీసు విషయాలందు శ్రద్ధ తక్కువనీ అటువంటివారు వుండటంవల్ల ఆఫీసు వాతావరణమే కలుషితమయ్యే ప్రమాదముందనీ వివరంగా రాసిపెట్టాడు సూపర్‌వైజరు శేషగిరి...

నిజానికి రాజారావు కంట్రాక్టర్లనుంచి పైసాకూడ ఆశించడనీ రూలుప్రకారం అన్నిటితోపాటు యీ బిల్లూ చేస్తాడేతప్ప దీనికో ప్రత్యేకత యివ్వడనీ శేషగిరికి కోపం.

మొదట్లో పని సాఫీగా అవ్వాలని నచ్చజెప్పాడు ... లోకంతీరెరుగని కుర్రకుంకవన్నాడు... బాధ్యతలు మోసినవాడివి పుచ్చుకోకపోతే ఎలాఅన్నాడు... రాజారావు వినలేదు... తన నియమం మార్చుకోనన్నాడు...

శేషగిరికి యిప్పుడదను దొరికింది... కసిదీరా రాశాడు... రాసి ఆ నోట్‌ను అసిస్టెంట్ ఆనంద్‌గారి రూంలోకి జేరవేశాడు.

అందరూ అనుకున్నట్లే ఆ రోజు రాజారావు చేతికి చార్జ్‌షీట్ వచ్చింది...

రాజారావు కంపించిపోయాడు...

కాళ్లక్రింద భూమి క్రుంగిపోతున్నట్లనిపించింది. శరీరమంతా చెమటలు పోశాయి...

సూపర్‌వైజరు శేషగిరి, హెడ్‌గుమాస్తా రామ్మూర్తి తప్పుఅంతా రాజారావువంక జాలిగా చూశారు... అలా చూసినవాళ్ళలో టైపిస్టు రమాదేవి, జనరల్ మేనేజరుగారి బావమరిది నిరంజన్‌కూడా వున్నట్లు గ్రహించగానే రాజారావు మనస్సు భగ్గున మండింది...

నిజానికి ఆ తప్పుచేసింది తనుకాదు...బిల్లు తను సరిగానే వ్రాశాడు... వ్రాసి టైపింగ్‌కిచ్చాడు.

నిరంజన్ చూపుల మైకంలో టైపిస్టు రమాదేవి చేసినతప్పు అది...నిజానికది కంపేర్ చేసుకోవలసిన డ్యూటీ తనది.

'మేం కంపేరు చేసేమండోయ్! మా మీద నమ్మకం లేకపోతే మరోసారి చూసుకోండి—' అంది రమాదేవి నవ్వుతూ...

అందుకే మళ్ళీ చూడలేదు.

చూడకుండానే తొలిసారిగా సంతకం చేశాడారోజు...


## సి నీ ఫ్రేమ్ (వారపత్రిక)

ప్రారంభసంచిక వెలువడింది. అన్ని ప్రాంతాలలో ఏజంట్లు కావలెను. వివరాలకు ఈ క్రింది ఎడ్రసుకు సంప్రదించండి –


పద్మశ్రీ ఎన్. టి. ఆర్., పద్మశ్రీ ఎ. ఎన్. ఆర్., కృష్ణ, శోభన్‌బాబు అభిమాన సంఘాలకు శుభవార్త !......ఏమిటి ?

వివరాలకు 30 N.P. స్టాంపు జతచేసిన కవరు పంపుతూ ఈ క్రింది ఎడ్రసుకు రాయండి.

సి నీ ఫ్రేమ్ (వారపత్రిక)

కె. సత్యనారాయణ స్ట్రీట్, వెస్ట్‌మాంబళం, మద్రాస్–33.





మేనేజరుగారితో విషయమంతా పూస గుచ్చినట్లు చెప్పేద్దామనుకున్నాడు రాజారావు. కానీ మనసు మాత్రం వెనక్కు తగ్గమంది... వాళ్లలో ఒకరు మేనేజరుగారి బంధువైతే, మరొకరు అతని ప్రియురాలు...

తప్పు ఎవరిపై నిలుస్తుంది?

చివరికి మళ్ళీ తనే. ఒకరిపై నింద వేశా వన్న ఆరోపణకూడ...

ఆ రాత్రి రాజారావుకు నిద్రలేదు...
ఇంట్లో ఆకలితో పిల్లల అరుపులు
మనసులో దహించివేసే అగ్నిసెగలు.

తప్పు అందరి చేతుల మీదుగా దొర్లినా దాన్ని సరిదిద్దవలసిన బాధ్యత అందరి పైనా వున్నా తనే ఎందుకు దానికి కారకుడయ్యాడో అర్థంకాలేదు ..

రాత్రంతా కూర్చుని ఒకరిపై నింద వెయ్యకుండా, తన తప్పునుతాను ఒప్పుకుంటూ మొదటి తప్పుగా క్షమించవలసిందని కోరు కుంటూ సంజాయిషీ వ్రాశాడు...

జనరల్ మేనేజరుగారు రాగానే ఫ్రెష్‌గా వుంటారనీ తనబాధ నర్థం చేసుకుంటారనీ కలలుగన్న రాజారావు మేనేజరుగారే తనను పిలుస్తున్నారనేసరికి భయపడ్డాడు...శరీరంలో ఎక్కడలేని వణుకూ వచ్చింది.

ఆఫీసులో అంతా పక్షి సినిమా చూస్తున్నట్లు రాజారావు వంకే చూడ్డం మొదలు పెట్టారు...

రాజారావు తలుపు తీసుకుని లోపలికి వెళ్లాడు...మూడేళ్ల క్రితం ఉద్యోగానికి ఇంట ర్వ్యూకి వెళ్లింతర్వాత మళ్లీ ఇప్పుడే ఆగది లోకి వెళ్లటం...

వాతావరణంమారి చల్లగా చలిగా అన్పిం చింది...శరీరంలో వణుకు ఎక్కువైంది... భయంతో గొంతు పెగల్లేదు. ముఖం వివర్ణ మైంది.

జనరల్ మేనేజర్ తలెత్తలేదు...

'మిస్టర్ రాజారావ్— మీరు చేసినతప్పు చిన్నదికాదు... మిమ్మల్ని డిస్మిస్ చేస్తున్నట్లు పెద్దాఫీసు నుండి కాగితం వచ్చింది...'అంటూ కాగితాన్ని అందించాడు జనరల్ మేనేజరు ...

నిర్జీవంగా నిలబడ్డ రాజారావు కళ్ళల్లో మునుపున్న భయం మాయమైంది. శరీరంలో వణుకులేదు... వచ్చేమాట రాలేదు.

జోడించిన చేతులు జోడించినట్టే వుంచి వెనుదిరిగాడు.

రాజారావు బైటకు రాగానే హైడ్రాలిక్ డోర్‌క్లోజర్స్ ఎయిర్‌టైట్ తలుపులు మూసుకుపోయాయి...

అంతా రాజారావు వైపు ఆత్రంగా, వింతగా చూశారు రాజారావు ఎవరివంకా చూడలేదు... తనసీట్లో ఒక్కసారి కూర్చుని కాగితంవంక చూశాడు సొరుగులోని పెన్ను జేబులో పెట్టు కుని లేచి వీధిలోకి వచ్చాడు...

వస్తూ చూశాడు... తనవైపు చూస్తూ నవ్వి లోపలికి అడుగువేడుతున్న వ్యక్తిని... తను చేసిన తప్పుకు వెయ్యిరూపాయలు అద నంగా పొందిన కాంట్రాక్టరు రెడ్డి...

రెడ్డి నవ్విన నవ్వుకు అర్థం వెతికే స్థితిలో లేడు రాజారావు. అతని దృష్టంతా చేసిన తప్పు మీదికంటె, తన సర్వనాశనానికి కారకులైన పెద్దమనుషుల మీదికంటె రేపెలా అన్న దానిపైనే ఉంది . తనమీద ఆధారపడినవారి గతేమిటో రాజారావు ఆలోచించలేక పోయాడు.

* * *

నెలరోజులు గడిచి పోయాయి...

''ఈ గుమస్తా... కొడుకు తనుతినడు... పనిచెయ్యడు'' అని ఎప్పటిలా విసుక్కునే అవసరం లేకపోయింది రెడ్డికి

కారణం రాజారావు స్థానంలో తనమనిషి, తనచేతిలోని కీలుబొమ్మ అయిన తన బావ మరిదే వున్నాడిప్పుడు...

అది సాధించడానికే ''రెడ్డి ! మీ లాంటి వాళ్లకెందుకోయ్ వుద్యోగాలు మాలాంటి వాళ్లని పదిమందిని పోషించగల్గిన వాడివి నువ్వు'' అంటూ మేనేజరు తోసేసినా నిల దొక్కుకుని అతనినుండి మాట తీసుకునే వరకూ వూరుకున్నాడు కాదు...అది సాధించ డానికే అదనంగా లాభించిన వెయ్యిరూపాయల మొత్తాన్ని తన నిజాయితీ నిరూపించుకుందికి వుపయోగించి, తనకడ్డుగా నిల్చిన రాజారావుని వలలో బిగించాడు.

పాము కరిస్తే ఆ కాటుతిన్నవ్యక్తి మరణి స్తాడు...కానీ రెడ్డివంటి విషపురుగులు నవ్వితే, ఆకలితో కొన్ని కుటుంబాలే రూపు మాసిపోతాయన్న విషయం అందరికీ తెల్సినా బాహాటంగా అనుకున్న వాళ్ళు లేకపోయారా ఆఫీసులో...

కారణం వాళ్ళు ప్రవాహానికి ఎదురీదలేని వాళ్ళు !

బ్రతకనేర్చిన వాళ్లు !!


35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రా అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆం॥ప్ర॥
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్త ప్రయో గము, అసంతృప్తి ఉబ్బ సము (దమ్ము), బోద కాళ్ళు, వెపుడు, కడుపు నొప్పి, కుష్టు చర్మవ్యాధు లకు పోస్టులు ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా. దేవర,
టి. బి. రోడ్, ఫోన్ : 551. తెనాలి,
బ్రాంచి 9—డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.




MFGRS. PHARMA-MEDICO (INDIA) PVT. LTD. BOMBAY-60-NB

ఏజెంట్లు: (1) సిటి ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు,
భావనారాయణ వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్సు (హైదరాబాద్),
కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు (ఆం.ప్ర.)